క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎస్.రాయవరం: కొరుప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని అనకాపల్లి ఈఈ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ గ్రామాల పరిధిలో విద్యుత్ మరమ్మతులు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. అడ్డురోడ్డు, తిమ్మాపురం, హెటిరో డ్రగ్స్, కోనవానిపాలెం గ్రామాలకు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోరాటాలతో సమస్యలకు పరిష్కారం

అచ్యుతాపురం రూరల్: పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రొంగలి రాము అన్నారు. ఆశ డే సందర్భంగా మంగళవారం అచ్యుతాపురం, హరిపాలెం పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.1.50 లక్షలు, ఉద్యోగ విరమణ పరిమితి 62 సంవత్సరాలు, 180 రోజుల ప్రసూతి సెలవులు వంటి సమస్యలు పరిష్కరించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు, ఆశా వర్కర్లు మంగమ్మ, కొండమ్మ, దేవుడమ్మ, పార్వతి, లక్ష్మి, శ్రీదేవి, వెంకటలక్ష్మి, ఝాన్సీ, హైమా పాల్గొన్నారు.

మునగపాక సర్పంచ్‌కు సత్కారం



అప్పారావుకు ప్రశంసా పత్రం అందిస్తున్న శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు

మునగపాక: విశాఖలోని శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆత్మకూరి శంకరరావు జయంతిలో భాగంగా మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావును మంగళవారం సత్కరించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునగపాకలో 240 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 72 మందికి ఇటీవల శస్త్ర చికిత్సలు చేశారు. ఇందుకు సహకరించిన అప్పారావును ఫౌండేషన్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్, మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్ సత్కరించారు. ఈ మేరకు ఫౌండేషన్ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

331 మందికి నేత్ర వైద్య పరీక్షలు



విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు చేస్తున్న విశాఖ ఐ హాస్పిటల్ వైద్యుడు

యలమంచిలి రూరల్: విద్యార్థులంతా నేత్రాలను జాగ్రత్తగా కాపాడుకోవాలని విశాఖ ఐ హాస్పిటల్ వైద్యులు సూచించారు. మంగళవారం యలమంచిలి మండలం ఏటికొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత, ఎంపీయూపీ పాఠశాలలో మొత్తం 331 మంది విద్యార్థులకు ఆస్పత్రి వైద్యులు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపం ఉన్న వారిని గుర్తించి ఉచితంగా కళ్లద్దాలు ఇవ్వడానికి నిర్ణయించారు. కోటవురట్ల మండలం పొందూరు, యలమంచిలి మండలం ఏటికొప్పాకలో రెండు మొత్తం మూడు ప్రభుత్వ పాఠశాలలను విశాఖ ఐ ఆస్పత్రి దత్తత తీసుకున్నట్టు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, ఏటికొప్పాక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం ఉండాలి



జల్లూరు జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డిప్యూటీ డీఈవో అప్పారావు

కోటవురట్ల: ఉపాధ్యాయులు నిర్మాణాత్మక మూల్యాంకనంపై దృష్టి సారించాలని డిప్యూటీ డీఈవో అప్పారావు సూచించారు. జల్లూరు జెడ్పీ హైస్కూల్‌ను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యాబోధన, మెరుగైన ఫలితాల కోసం అనుసరించాల్సిన అంశాలపై సూచనలు ఇచ్చారు. శత శాతం ఫలితాల సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఉత్తమ ఫలితాలు రాబట్టాలన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగుపరచాలన్నారు. గుణాత్మకమైన విద్యను బోధించి పోటీ ప్రపంచంలో మిగతా విద్యార్థులకు దీటుగా తయారు చేయాలని సూచించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మమేకమయ్యారు. వారి నోట్ పుస్తకాలు పరిశీలించి ప్రశ్నలు వేశారు. విద్యార్థులు నిరంతరం లక్ష్యాలను పూర్తి చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకం రుచి చూసి నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. పరిసరాలు, పాత్రలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. హెచ్‌ఎం శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజన్నా.. మా గుండెల నిండా నీవే..!

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి మనసారా నివాళి ● వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వాడవాడలా సేవా కార్యక్రమాలు



ఉపమాకలో వైఎస్సార్ విగ్రహం వద్ద అంజలి ఘటిస్తున్న జోగులు, నర్సింహమూర్తి

నక్కపల్లి: రాజన్నా నీ సేవలు మరువలేనివి.. నీ జ్ఞాపకాలు ఓ గొప్ప మధురానుభూతి.. నీ చిరునవ్వు, ఆత్మీయత మా గుండెల్లో పదిలం.. అంటూ మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళి అర్పించారు. రాజన్న 16వ వర్ధంతి సందర్భంగా పాయకరావుపేట, యలమంచిలి నియోజకవర్గాల్లో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వాడవాడలా సేవ కార్యక్రమాలు నిర్వహించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. నక్కపల్లిలో పార్టీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 1000 మందికి అన్నదానం చేశారు. మహానేత మరణించి 16 సంవత్సరాలు గడిచినా మరపురాని నేతగా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని జోగులు, రామకృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ అయినంపూడి మణిరాజు, సర్పంచ్‌లు రత్నకుమారి, తళ్ల భార్గవ్, కొండలరావు, పి.వెంకటేష్, వెదుళ్ల రమణ, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, కొల్నాటి బుజ్జి, గొర్ల గోవిందు, పక్కుర్తి రమణ, పార్టీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు సూరాకాసుల గోవిందు, కొప్పిశెట్టి హరిబాబు, బీసీ విభాగం నాయకుడు ఎల్లేటి సత్తిబాబు, ఉప సర్పంచ్ వేగేశ్న చంటి, సీనియర్ నాయకులు ముద్దా శ్రీను, అల్లాడ కొండ, కాకర వెంకటరావు, మైలపల్లి అప్పలరాజు, కరణం ఈశ్వరరావు, పిక్కి తాతీలు, చందిన ప్రసాద్, మహిళా నాయకులు తుమ్మ కల్పన, నారపురెడ్డి కుమారి, సకిరెడ్డి రమణ, సూరి సత్తి, తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

■ ఉపమాకలో పార్టీ మండల అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి కంబాల జోగులు పూలమాల వేసి అంజలి ఘటించారు. సర్పంచ్‌లు, వియ్యపు శ్రీను, జి.నర్సింహమూర్తి, ముసలయ్య, ఎంపీటీసీలు లొడగల చంద్రరావు, దేవుళ్లు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ తాతబాబు, ఎస్.సత్తిబాబు, రవి, నూకతాత, జి.బాబూరావు, ఎరిపిల్లి నాగేష్ పాల్గొన్నారు. దేవవరం, ఉద్దండపురం, చినతీనార్ల, పెదతీనార్ల, రాజయ్యపేట, దొండవాక గ్రామాల్లో కూడా వైఎస్‌కు అంజలి ఘటించారు.

ఎస్.రాయవరం: అడ్డురోడ్డు కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే జోగులు పూలమాల వేసి అంజలి ఘటించారు. గోకులపాడులో నాగబోయిన శ్రీనివాసరావు, కొరుప్రోలులో చేకూరి శ్రీరామరాజు, పెట్టుగోళ్లపల్లిలో వియ్యపు వరహాలు, సైతారుపేటలో ఎంపీటీసీ శానాపతి శ్రీరాములు, ఉప్పరాపల్లిలో సర్పంచ్‌లు శానాపతి శ్రీరాములు, కొప్పిశెట్టి సత్యం, బంగారమ్మపాలెంలో సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు, గుర్రాజుపేటలో రామురాజు, పెదఉప్పలంలో శిగటాపు జోగిరాజు, ధర్మవరంలో వెదుళ్ల బంగారి, వమ్మవరంలో శ్రీకాంత్, రేవుపోలవరంలో వైస్ ఎంపీపీ చోడిపల్లి గోవిందు తదితరులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేటసూదిపురంలో మహిళలు మహానేతకు అంజలి ఘటించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి మధువర్మ, సర్పంచ్‌లు సంఘం మండల అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ, సర్పంచ్ వైబోయిన సత్యనారాయణ, నాయకులు అద్దేపల్లి నూకునాయుడు, మణిరాజు, బొండా దివాణం, చోడిపల్లి గోవిందు, చొప్పా రాజు, పోచిన నరేష్, కొప్పూరి చిన సత్యనారాయణ, దుబాసి సాయివెంకటరమణ, అల్లాడ నాగరాజు, అద్దేపల్లి బాబూరావు, బొండా దివాణం, వియ్యపు సింహాద్రి, మండల యూత్ అధ్యక్షుడు నల్లపరాజు వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్ ఆధ్వర్యంలో పాయకరావుపేటలోని వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జోగులు మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మళ్లీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి లత, పార్టీ జిల్లా కార్యదర్శులు దేవవరపు వెంకటేశ్వరరావు, యజ్జల సత్యనారాయణ, మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దేవవరపు రాజేష్‌ఖన్నా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పక్కుర్తి లోవకుమార్, సర్పంచ్‌లు గెద్దమూరి నీలవేణి శ్రీనివాసరావు, మేడిశెట్టి రామగోవిందు, పడాల దివాణం, ఎంపీటీసీలు కొంతం నరేష్, మహేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెనుమత్స నాగేశ్వరరావు, అన్నవరం దేవస్థానం మాజీ డైరెక్టర్ దోమాడ సుందర్రావు, మంగవరం సర్పంచ్ వంగలపూడి సరస్వతీ రామారావు తదితరులు పాల్గొన్నారు. కుమారపురం, రాగోపాలపురం, మంగవరం, వెంకటనగరం, సత్యవరం తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు నివాళులర్పించారు.

కోటవురట్ల: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న మహానేత విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్‌ఎస్ సీతారామరాజు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులు, సీహెచ్‌సీ స్వీపర్లకు దుస్తుల పంపిణీ చేశారు. సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌ఎస్ సత్యనారాయణరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు పైల రమేష్, పార్టీ నాయకుడు సిద్దాబత్తుల సత్యనారాయణ, సర్పంచులు అనిల్‌కుమార్, కొరుప్రోలు శివకుమార్, పైల శివరామ్, ఎంపీటీసీ సభ్యులు పెట్ల రాంబాబు, వంగలపూడి రాంబాబు, శానాపతి రామునాయుడు, ఎం.సత్యనారాయణ, నిమ్మల కృష్ణారావు, గంటేడ అప్పారావు, రుత్తల గోవిందు, అంగిరెడ్డి కృష్ణ, గంటేడ చిరంజీవి, మహేష్, చామంతుల శ్రీనివాసరావు, కొల్లు గోపాలకృష్ణ పాల్గొన్నారు. రామ చంద్రపురం జంక్షన్, కె.వెంకటాపురం, పాము లవాక తదితర గ్రామాలలో పార్టీ నాయకులు, అభిమానులు.. వైఎస్సార్‌కు అంజలి ఘటించారు.



ఎస్.రాయవరం: అడ్డురోడ్డు వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జోగులు, పార్టీ నాయకులు



కోటవురట్లలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందిస్తున్న సూర్యనారాయణరాజు



పాయకరావుపేటలో నివాళులర్పిస్తున్న కంబాల జోగులు, నాయకులు



కోటవురట్ల: రామచంద్ర పురం జంక్షన్‌లో..



కోటవురట్ల: కె.వెంకటాపురంలో..

ప్రతి గుండె చప్పుడులో వైఎస్సార్



యలమంచిలిలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కరణం ధర్మశ్రీ, పార్టీ నాయకులు

యలమంచిలి రూరల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఐదు తరాలు మర్చిపోలేని అభివృద్ధికి బాటలు, సంక్షేమానికి బీజాలు వేసి ప్రతి మదిలో చెరగని ముద్ర వేసుకున్నారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అన్నారు. మహానేత వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి యలమంచిలి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ పాలనలో, ప్రగతిలో వైఎస్సార్ తెచ్చిన సంస్కరణలు నేటి పాలకులకు ఆచరణీయంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, దూది నర్సింహమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వర్రావు, అర్రెపు గుప్తా, కొల్లి త్రినాథ్, దాసరి కుమార్, మర్రి రాజు, వర్రే గాంధీ, సిద్ధా నూకేశ్వర్రావు, పిట్టా సత్తిబాబు, కొఠారి కొండబాబు, నగిరెడ్డి రమణ, భీముని రమణ, దుంగా అచ్యుతరావు, ఈరిగిల చంటి, ఈరిగిల గణేష్, గొంపాని శివ, కాళ్ల గణేష్, కోడిగుడ్డు రమణ, రాపేటి సంతోష్, గొర్లి వెంకట్, రాజాన మహాలక్ష్మి, రాజాన శ్రీనివాస్, కరణం సత్తిబాబు(పండు), పోలరౌతు స్వామి, పక్కుర్తి శంకర్, గొన్నాబత్తుల శివ, జంపన అచ్యుతరామరాజు, తదితరులు పాల్గొన్నారు.



మునగపాక: వాడ్రాపల్లిలో పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్

రాంబిల్లి(అచ్యుతాపురం): రాంబిల్లిలోని దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, ఎంపీపీ శ్రీనుబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పిన్నమరాజు కిశోర్, సీనియర్ నాయకులు నెట్టెం సత్యనారాయణ, గోకివాడ వెంకట సూరి, ప్రచార కమిటీ చైర్మన్ కొవిరి రామకృష్ణ, ధూళి వెంకి, రాఘవులు, యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, బొద్దపు ఎర్రయ్య దొర, కొల్లి త్రినాథ్, సేనాపతి సంధ్యారాణి, అచ్యుతాపురం, మునగపాక మండలాల నాయకులు పాల్గొన్నారు.

మునగపాక: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు మండల వ్యాప్తంగా నిర్వహించారు. మునగపాక నందీశ్వర కళా ప్రాంగణంలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ పూలమాల వేసి అంజలి ఘటించారు. పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ మళ్ల సంజీవరావు, సర్పంచ్‌లు దొడ్డి సూరప్పారావు, భీశెట్టి గంగప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, జాజుల వెంకటరమణ, మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, మద్దాల వీరునాయుడు, ఇల్లా నాగేశ్వరరావు, మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు, పార్టీ నాయకులు నరాలశెట్టి సూర్యనారాయణ, దొడ్డి బాలాజీ, ఆడారి కాశీబాబు, కాండ్రేగుల జగన్, చదరం అప్పలనాయుడు, బొడ్డేడ లిల్లీ, పెతకంశెట్టి రామజోగినాయుడు, బొద్దపు శ్రీరామమూర్తి, మందా రాము, గుంట్ల అప్పారావు, సన్నిబాబు, కన్నునాయుడు, మురళి, మళ్ల సూరప్పారావు, పిన్నమరాజు రవీంద్రరాజు, బొడ్డేడ మహేష్, ఆడారి రమణబాబు, బలిరెడ్డి సూరిబాబు, జగదీష్, మురళి పాల్గొన్నారు. వాడ్రాపల్లిలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు సమకూర్చిన బియ్యాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ పేదలకు పంపిణీ చేశారు.

అచ్యుతాపురం రూరల్: దుప్పితూరు సచివాలయ సమీపంలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ మళ్లీ రాజన్న రాజ్యం రావాలంటే ఆయన కుమారుడు వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. పార్టీ అరకు పార్లమెంట్ పరిశీలకుడు బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీ కోన సంధ్యబుజ్జి, జెడ్పీటీసీ లాలం రాము, కో–ఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్, వైస్ ఎంపీపీ వాసుపల్లి పద్మశ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మారిశెట్టి సూర్యనారాయణ, బలిరెడ్డి శ్రీను, కో ఆప్షన్ ఎంపీటీసీ చేపల శ్రీరాములు, యువజన అధ్యక్షులు కారుకుండి శ్రీను గంగులి, సర్పంచ్‌లు కూండ్రపు విమలానాయుడు, రాజాన నాయుడుబాబు, గొర్లి నూకరాజు, కోలా అప్పలరాజు, కూండ్రపు సత్యారావు, లాలం పైడికొండ, పంచదార్ల పైడిరాజు, గంగిరెడ్డి రాము, పీలా నర్సింగరావు, దొడ్డి కృష్ణ, ఎంపీటీసీలు నగిరెడ్డి నాగేశ్వర్రావు, ఈతా బాబూరావు, శనివాడ జువ్వాలనాయుడు, పంచదార్ల రవి, రవీంద్ర రాజు, బండారు రమణ పాల్గొన్నారు.



సోమలింగపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, వృద్ధులు



రాంబిల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



దుప్పితూరులో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ధర్మశ్రీ, తదితరులు

యలమంచిలి రూరల్: మున్సిపాలిటీ పరిధి సోమలింగపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు పిల్లా గోవింద ఆయ్యలనాయుడు, ఎల్ఐసీ శ్రీను, పి.రామారావు, ఎ.వెంకట అప్పారావు, కొత్తపాలెం వార్డు కౌన్సిలర్ రాపేటి సంతోష్, ఆడారి సత్యారావు, పిల్లా ఆదిమూర్తి, పలువురు వృద్ధులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేయాలి

మునగపాక: పూడిమడక రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ తహసీల్దార్ పి.సత్యనారాయణకు మంగళవారం నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. రహదారి విస్తరణలో భాగంగా ఎటువంటి అభ్యంతరాలున్నా తెలియజేయాలని అధికారులు ప్రకటన చేసిన నేపథ్యంలో నిర్వాసితులు బ్రహ్మాజీ, శ్రీనివాసరావు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం అందించాలన్నారు. నష్టపరిహారాన్ని టీడీఆర్ బాండ్ల రూపంలో కాకుండా నేరుగా అకౌంట్‌లో జమ చేసేలా చూడాలని కోరారు. సర్వం కోల్పోయే బాధితులకు ప్రభుత్వం తరఫున ఇంటి పట్టాలు మంజూరు చేయాలన్నారు.



తహసీల్దార్ సత్యనారాయణకు అభ్యంతరాలపై వినతి అందజేస్తున్న నిర్వాసితులు

హిందూ ధర్మం పరిరక్షణ అవసరం

మునగపాక: ప్రతి ఒక్కరూ హిందూ ధర్మం పరిరక్షణ కోసం కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ కోరారు. వాడ్రాపల్లిలోని రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ప్రసాద్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ప్రతిమల నిమజ్జనాల సమయంలో నిర్వాహకులు బాధ్యతగా ఉండాలన్నారు. సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, పెద్దలు పెతకంశెట్టి రామజోగినాయుడు, మళ్ల కన్నుంనాయుడు, బొడ్డేడ సత్యనారాయణ పాల్గొన్నారు.



వినాయక విగ్రహాన్ని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్

క్యాంపస్ ఇంటర్వ్యూలకు 300 మంది హాజరు

అచ్యుతాపురం రూరల్ : స్థానిక కైట్స్ కళాశాలలో బ్రాండిక్స్ పరిశ్రమ ఆధ్వర్యంలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. డిగ్రీ, డిప్లమా చేసిన సుమారు 300 మంది విద్యార్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. మౌఖిక, రాత పరీక్షలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ సమయంలో రూ.15వేలు స్టైఫండ్, అనంతరం పదోన్నతి ఆధారంగా రూ.25వేల వరకూ వేతనం అందజేస్తామని బ్రాండిక్స్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



అభ్యర్థులకు రాత పరీక్షలు నిర్వహిస్తున్న బ్రాండిక్స్ పరిశ్రమ ప్రతినిధులు

నానో యూరియాతో ఖర్చు తక్కువ

యలమంచిలి రూరల్: నానో యూరియా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన ప్రత్యేక ద్రవ రూప ఎరువు అని, దీని వల్ల ఖర్చులు తగ్గడంతో పాటు పంటలు దిగుబడిపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయాధికారి బి మోహన్‌రావు రైతులకు వివరించారు. యలమంచిలి మున్సిపాలిటీ పరిధి సోమలింగపాలెం, కట్టుపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది లో భాగంగా ఆయ న సాగులో ఉన్న వరి పొలాలను పరిశీలించారు. తెగుళ్ల నివారణకు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మండల వ్యవసాయాధికారి పొలిమేర మోహన్‌రావు, విస్తరణ అధికారి నారాయణ, సహాయకులు మోహన్‌భాస్కర్, అరుణ, రైతులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న మోహన్‌రావు

ఆటో డ్రైవర్ల నిరసన హోరు



అడ్డురోడ్డులో బైఠాయించి నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు



ఆటో డ్రైవర్లకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, నాయకులు



రాంబిల్లిలో నిరసన తెలుపుతున్న ఆటో కార్మికులు

ఎస్.రాయవరం: స్త్రీశక్తి పథకంతో మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల తాము రోడ్డున పడ్డామని ఆటోడ్రైవర్లు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అడ్డురోడ్డు కూడలిలో 8 ఆటో స్టాండ్ల నుంచి సుమారు 400 మంది అడ్డురోడ్డులో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో సుమారు రెండు లక్షల మంది ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ కార్యక్రమంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం మంచిదైతే.. ఆటోడ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ప్రతి నెలా రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అందులో రూ.12 వేలు ఫైనాన్స్ చెల్లించుకుని, మిగిలినవి కుటుంబ పోషణకు ఉపయోగించుకుంటామన్నారు. ఇలా చేస్తే రోజుకు 8 గంటల పాటు ప్రభుత్వానికి ఉచితంగా సేవలు చేస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు నష్టం వస్తే ఒక్క ఆటో డ్రైవర్‌తో పోదని, మెకానిక్‌లు, వ్యవసాయ కూలీలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని చెప్పారు. ఈ మేరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు అడ్డురోడ్డు కూడలిలో ఆటోలు నిలిపివేసి నిరసన తెలిపారు. వీరికి మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ ఆందోళనలో ఆటో యూనియన్ నాయకులు బి.మోహన్, వరహాలరావు, అచ్చిబాబు, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి(అచ్యుతాపురం): స్త్రీశక్తి పథకంతో రాష్ట్రంలో ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దేవుడు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాంబిల్లిలో సీఐటీయూ, శ్రీవిజయ దుర్గ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకూ సుమారు 100 ఆటోలను నిలిపివేసి ఆటో డ్రైవర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దేవుడు నాయుడు మాట్లాడుతూ అప్పులు చేసి ఆటోలు కొనుగోలు చేసి కార్మికులు బతుకు బండిని నడిపిస్తున్నారన్నారు. జిల్లా కేంద్రాల నుంచి మారుమూల గ్రామాలకు రవాణా సదుపాయాన్ని కల్పిస్తున్నారని చెప్పారు. అటువంటి ఆటో డ్రైవర్ల కుటుంబాలను వీధిన పడేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా కార్మికులకు నష్టం కలిగించే జీవో నంబర్ 21, 31లను రద్దు చేయాలని కోరారు. దిమిలి, రాంబిల్లి ఆటో యూనియన్ల కార్మికులు రాంబిల్లి సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి వినతి పత్రాలు అందజేశారు. ఆటో యూనియన్ అధ్యక్షులు కె.పైడిరాజు, వై.చంటి, పి.పెంటయ్య, డి.అప్పారావు, దిమిలీ స్టాండ్ అధ్యక్షుడు సీహెచ్.లచ్చబాబు, ఎ.నాయుడు, శ్రీను, పాల్గొన్నారు.